పత్రికాప్రకటన కాకినాడ, సెప్టెంబరు 24, 2018.

అధికారులు ప్రజా సమస్యలు నిర్ణీత సమయంలో పరిష్కరించండి.

శంఖవరం బాధితులను వెంటనే ఆదుకుంటాం

జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా.

అధికారులు ప్రజాసమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఎటువంటి జాప్యం ఉండకూడదని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారు. సోమవారం నాడు కాకినాడ కలక్టరేటు కోర్టు హాలులో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 249 మంది అర్జీదారులు హాజరై తమ సమస్యలను, పిర్యాదులను జిల్లా కలక్టరు కార్తికేయమిశ్రా, జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జునకు అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ మీకోసంలో వచ్చిన అర్జీదారుల పిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కించాలని జాప్యం జరిగితే దానికి గల కారణాలను తెలియజేయాలన్నారు. మీకోసం ప్రజావాణిలో పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఉద్యోగాలు, కుటుంబ తగాదాలు, గృహాల మంజూరు చేయాలని , భూసమస్యలు తదితర వాటిపై అర్జీలు రాగా వాటిని సంబంధిత శాఖలకు కలక్టర్ అందజేసి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.

శంఖవరం బాధితులను వెంటనే ఆదుకుంటాం :-

శంఖవరంలో ఈనెల 6వ తేదీన జరిగిన సజీవదహనం కేసులో మరణించిన బత్తిన నూకరాజు బత్తిన ప్రసాద్‌ల సోదరుడు బత్తిన రాజేష్‌కు తన వదిన శాంతికి ఔట్ సోర్సింగ్ ద్వారా ఉపాది కల్పించాలని కలక్టరు కార్తికేయ మిశ్రా సాంఘిక సంక్షేమ శాఖ డిడి శోభారాణిని ఆదేశించారు. సోమవారం నాడు జరిగిన మీకోసం ప్రజావాణిలో బత్తిన రాజేష్ కలక్టరుకు సమర్పించిన అర్జీలో తనకు, తన వదిన శాంతికి ఉపాదికల్పించాలని అదే విధంగా గృహ నిర్మాణం కూడా చేపట్టాలని కలక్టరును కోరారు. దీనిపై కలక్టరు స్పందిస్తూ వారిద్దరికి ఉపాధి కల్పించాలని ఆదేశాలు ఇస్తూ, గృహ నిర్మాణ పధకం క్రింద గృహం మంజూరు చేయాలని పిడి హౌసింగ్‌ను ఆదేశించారు.

గ్రీవెన్స్ సందర్భంగా కలక్టరు జిల్లా అధికారులతో మాట్లాడుతూ అక్టోబరు మొదటి వారం జరుగనున్న లోన్ మేళాకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కలక్టరు ఆదేశించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేసే కార్యక్రమాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 63 శాతం మంజూరు జరిగిందని, లక్ష్యాల మీద పూర్తి స్థాయిలో రుణాలు మంజూరు చేయాలని ఎడిఎమ్ ను ఆదేశించారు. జిల్లాలో పాడిగేదేల కొనుగోలులో 17-18, 18-19 ఆర్థిక సం.లో నిలిచి పోయిన పాడిగేదేల కొనుగోళ్ల సమస్య పరిష్కరించడానికి ప్రభుత్వానికి నివేదిక వందించాలని కూడా కలక్టరు సూచించారు. జిల్లాలో ఐఎంఆర్, ఎంఎంఆర్ రేటు తగ్గించడం మరియు హైరిస్కు గర్బిణీల ఆరోగ్య పరిరక్షణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని డిసిహెచ్ ను, డిఎం అండ్ హెచ్ఓ ను కలక్టరు ఆదేశించారు.్ు

కాకినాడ నగర పరిధిలో డెంగ్యూ కేసులు నమోదు కావడం పట్ల మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండి వ్యాధి నిరోధక చర్యలు చేపట్టాలని కలక్టరు సూచించారు. జిల్లాలో గ్రామ దర్శిని కార్యక్రమానికి విస్తృత స్థాయిలో అమలు చేయాలని గ్రామ స్థాయి ప్రత్యేక అధికారులతో సమీక్షలు నిర్వహించాలని నియోజక వర్గ ప్రత్యేకాధికారులకు కలక్టరు ఆదేశించారు. జిల్లాలో ఓడిఎఫ్ ప్లస్ కార్యక్రమాలు మరింత మెరుగు గా జరగాలని కలక్టరు సూచించారు.

కె ఎస్ ఇ జెడ్ భాదితులను ఆదుకుంటాం :- కాకినాడ స్పెషల్ జోన్ కెఎస్ ఇ జెడ్ కొరకు 2008సం.లో 10వేల 500 ఎకరాల భూమిని ప్రభుత్వం తీసుకొని పరిశ్రమలు స్థాపించి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి అక్కడ ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారని, ఇంతవరకు ఆ భూములు అభివృద్ధి చేయలేదన్నారు. కొంత భూమికి నష్టపరిహారం చెల్లించారని మిగిలిన భూములకు పరిహార మివ్వలేదని 30వేల మంది రైతులు పనులు లేక పంటలేక కాకినాడ పరిసర ప్రాంతాలు వలస వెళ్లుతున్నారని కలక్టరుకు పెనుమల్ల సుబ్బిరెడ్డి, నాగశెట్టి నారాయణస్వామి కలక్టరుకు అర్జీని అందజేయగా పరిశీలించి తగు చర్యలు చేపడతామని కలక్టరు తెలిపారు.

పర్వతారోహకులకు అభినందనః- ఆఫ్రికా ఖండంలోని టాన్‌జానియా దేశంలో **కిలి మంజారో** పర్వతాన్ని అధిరోహించిన విద్యార్థులను కలక్టరు కార్తికేయ మిశ్రా సోమవారం నాడు కలక్టరేటులో దుశ్శాలులతో సన్మానించారు. మనరాష్ట్రం తరుపున ఎంపిక అయిన మన జిల్లాకు చెందిన బోయిడిఅర్జునుడు గోకవరం మండలం తిరుమలాయపాలెం, బిపిఇడి ఫిజికల్ ఎడ్యూకేషన్ కొరమాటి ప్రదీప్ కరప మండలం విజయరాయుడుపాలెం ఎమ్.ఎ చదువుతూ సెట్రాజ్ వారిచే ఏంపిక కాబడ్డారన్నారు. వారు వీరిని రాష్ట్రానికి పంపగా అక్కడ 40మందిని ఎంపిక చేయగా వీరిద్దరు ఆఫ్రికా ఖండంలోని టాంజానియాలోగల **కిలి మంజారో** పర్వతారోహణకు ఎంపిక అయ్యారు. వీరు 20రోజుల శిక్షణ అనంతరం సెప్టెంబరు 13వ తేదీన పర్వతాన్ని అధిరోహించి మనజాతీయ పతాకాన్ని ఎగుర వేసినందుకు కలక్టరు వారిని పూలమాలలు వేసి దుశ్శాలాలతో సన్మానించారు.

వివిఎల్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎం.హారిక, పి.సంధ్యవి, ఎం.కవిత, కళాశాల ప్రిన్సిపల్ ఎం.గోపాలకృష్ణ, మానేజ్‌మెంట్ జివి రమణ, అడబాల రత్న ప్రసాద్ తదితరులు వారు సేకరించిన 50వేల రూపాయల చెక్కును జిల్లా కలక్టర్‌కు కేరళ వరద బాధితుల సహాయార్థం సిఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేశారు. కాకినాడ పేర్రాజు పేటకు చెందిన బత్తిన అప్పారావు 13 సంవత్సరాలుగా వినాయక కేఫ్‌లో పని చేస్తున్నానని, కళ్ళు మసక బారడం వలన ఆపరేషన్ చేయచుకొనుటకు ఆర్థిక సహాయం సంబంధిత యాజమాన్యం వారిని కోరగా, సహాయం చేయకపోగా,తను పిఎఫ్ సొమ్ము వారే తీసుకున్నారని కలక్టర్‌కు ఫిర్యాదు చేయగా, పరిశీలించి చర్యలు తీసుకోవాలని లేబర్ ఆఫీసర్ ను ఆదేశించారు. కాజులూరు మండలం శీల హైస్కూల్‌లో 2015 నుండి పని చేస్తున్నామని అప్పటి నుంచీ జీతాలు ఇవ్వడం లేదని ఆనాల రామలక్ష్మి, కటారి కామేశ్వరి కలక్టర్‌కు ఫిర్యాదు చేయగా, జీతాలు చెల్లించకపోవడానికి గల కారణాలు వెంటనే తెలియజేయాలని డిఇఓను కలక్టర్ ఆదేశించారు. హాసన్‌బాద చేనేత సంఘం అధ్యక్షులు దంతంశెట్టి విరుపాక్షం కేరళ వరద బధితుల సహాయ నిధికి లక్ష రూపాయల చెక్కును కలక్టర్‌కు అందజేశారు. అలాగే జిల్లాలోని సహకార సంఘాల అధ్యక్షులు లక్షా ఒక వెయ్యిరూపాయలు, చేనేత శాఖ సహాయ సంచాలకులు పి.సత్యన్నారాయణరావు 15 వేల రూపాయలు చెక్కును కలక్టర్‌కు అందజేశారు.

ఎమ్.లక్ష్మినారాయణ, పెద్దాపురం భారత నౌక దళంలో పనిచేసి పదవి విరమణ పొందానని ఎక్స్ సర్వీసు మేన్ కోటాలో భూమి కేటాయించాలని పలుమార్లు కోరడం జరిగిందని జెసికి విన్నవించారు. ఈ మేరకు ఎక్స్ సర్వీస్ మేన్ కోటాలో దరఖాస్తును పరిశీలించాలని పిడిపిటియు జెసి ఆదేశించారు. ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన కొప్పన నరసింహస్వామి తన భూమిని చంటయ్యా అనే వ్యక్తి ఆక్రమించుకున్నాడని, భూ సర్వేకు దరఖాస్తుచేసుకున్నానని, తన భూమిని సర్వే చేసి, భూ సరిహద్దులు తెలియజేయాలని జేసికి దరఖాస్తు సమర్పించగా, డిఆర్ఓను తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జేసి-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )